సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 55 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం | 12.06.2025



రోజంతా మస్తు పని చేస్తాం..

కడుపును పస్తులు ఉంచుతాం..

వెట్టిచాకిరి చేస్తున్న భావిభారత పౌరులం..

మేము బాలకార్మికులం..!

నేడు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

**బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం! వారి బంగారు భవితకు బాటలు వేద్దాం!!**

- మన చౌరాస్తా

## కేబినేట్ నిర్ణయం మేరకే

# కాళేశ్వరం

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కేసీఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ

**హైదరాబాద్, మన చౌరాస్తా :** క్యాబినెట్ , ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ సీఎం కేసీఆర్ జస్టిస్ ఘోస్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు. విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా



అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు.

wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ కర్రె నరేష్ స్టూడియో 9 అనారోగ్యంతో బాధపడుతూ ఆర్వీఎం ఆసుపత్రిలో చికిత్స పొంది తన నివాసానికి చేరుకోగా విషయం తెలుసుకున్న తోటి ఫొటోగ్రాఫర్లు ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించారు. నరేష్ కుటుంబానికి అంగాడ ఉంటామని భరోసా ఇచ్చి రూ.12,250 సాయం అందించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు సూత్రమే రమేష్, ఉపాధ్యక్షులు రాపల్లి సదానందం, కార్యదర్శి నీల కుమార స్వామి, ఆర్గనైజర్ మచ్చ సతీష్, సభ్యులు రాపల్లి శాంతయ్య, కుందారపూ దశరథ, తాడిచెట్టు భాస్కర్, మంగళపల్లి నరసింహులు, రాపల్లి ప్రసాద్, గొల్లపల్లి సిద్దేశ్వర్, మహేష్, శివ, నరేష్, నర్సింహులు, గణేష్, శ్రీకాంత్, రజనీకాంత్, రాజు, గణేష్, స్వామి, చందు, వినయ్, జిల్లా జిల్లా కేంద్రానికి చెందిన పల్లవి స్టూడియో రాజు దశరథ పాల్గొన్నారు.





# బాలల హక్కులను పరిరక్షించాలి

**జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా**

**జనగామ, మన చౌరాస్తా :** బాలల హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా కార్మిక సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో పోస్టర్‌ను కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆట పాటలతో విద్యను అభ్యసించేలా చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. జిల్లాను 'బాల కార్మిక రహిత జిల్లా'గా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించాలన్నారు. తల్లిదండ్రులు సమాజంలో బాల కార్మికత్వానికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించాలని, చట్టాలను కఠినంగా అమలు చేయడమే కాకుండా, మానవీయ దృక్పథంతో స్పందించాలని, పాఠశాలలకు దూరంగా పిల్లలు ఎవరూ ఉండరాదన్నారు. బాల్యాన్ని పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని, సంబంధిత శాఖలు, యంత్రాంగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులపై అవగాహన కోసం ర్యాలీలు చేపట్టాలని, అధికారులతో చర్చా వేదికలు ఏర్పాటు చేయాలని, బాల కార్మికుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, స్కోప్ ఎన్జీవో కోఆర్డినేటర్ మనోజ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో అంగన్‌వాడీ బాట

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నూతన విద్యా సంవత్సరం పురస్కరించుకుని మూడు సంవత్సరాల పైబడి పిల్లలను అంగన్వాడీ కేంద్రలకు ఆహ్వానించారు. అనంతరం పిల్లలచే అమ్మ మాట అంగన్వాడీ బాట అంటూ గల్లి గల్లిన తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. మూడు సంవత్సరాల పైబడి పిల్లల హాజరు శాతాన్ని పెంచడానికి గాను పిల్లల తల్లి తండ్రుల వద్దకు వెళ్లి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను నిర్వహిస్తున్నామని, ఆహార పట్టిక అదనంగా గర్భిణులు, బాలింతలకు ప్రీ స్కూల్ పిల్లలకు ఎగ్ బిర్యానీలను అందించారు.





ఉష కాలమ్..

## అనాథ బాలకార్మికులం..!

కామాంధులు తిని వదిలేసిన చిదిమేసిన
ఎంగిలి విస్తరాకులం మేము
మేము అనాథ బాలకార్మికులం..!

బతుకు కోసం మెతుకు కోసం
పోరాటం చేస్తున్న
ఆరవ పంచభూతమైన ఆకలికి
వారసులం మేము
మేము అనాథ బాలకార్మికులం..!

రోజంతా మస్తు పని చేస్తాం..
కడుపును పస్తులు ఉంచుతాం..
వెట్టిచాకిరి చేస్తున్న భావిభారత పౌరులం..
మేము అనాథ బాలకార్మికులం..!

సమాజంలో తన్నులు, తిట్లు అవార్డులు పొందిన
ఉదయిస్తున్న సూర్యులం మేము
మేము అనాథ బాలకార్మికులం..!

ఇరానీ హోటల్ నుంచి ఇటుకల బట్టీల వరకు
అంతట కట్టు బానిసలమై జీవనోపాధి కోసం
బాల్యాన్ని బలిపశువులుగా చేస్తూ...
మోములో మోదమంటే ఎరగనోళ్లం మేము
మేము అనాథ బాలకార్మికులం..!
మేము అనాథ బాలకార్మికులం..!

బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం!
బంగారు భవితకు బాటలు వేద్దాం!!

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి మనం అంతా కలిసి పనిచేయాలని ముఖ్యంగా ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు కలిసి పనిచేయాలని కోరుకుంటూ వారికి మంచి రోజులు రావాలని కోరుకుంటూ..



రచన : మంజుల పత్తిపాటి
ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్.
యాదాద్రి భువనగిరి జిల్లా, సెల్ : 9347042218



# పాఠశాల పరిశుభ్రతపై శిక్షణ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పాఠశాల పరిశుభ్రతపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి గురిజాల శంకర్ రెడ్డి అధ్యక్షత వహించి పాఠశాల పరిసరాలను శుభ్రంగా, సురక్షితంగా, ఆరోగ్యకరంగా ఉండేలా చూసుకోవడం పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత అన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా టాయిలెట్లు, నీటి ట్యాంకులు, హ్యాండ్ వాషింగ్ సెంటర్లలు శుభ్రం చేయాలన్నారు. పరిశుభ్రమైన పాఠశాలలో మెరుగైన అభ్యసన వాతావరణం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంజెపిటిబిసి డబ్ల్యూ ఆర్ఎస్ ధర్మకంచ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ రవి, సీఆర్పీ హరిత, జనగామ మండలంలోని పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.







# మాడల్ మార్కెట్ స్పీడప్ చేయాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలు

**జనగామ, మన చౌరాస్తా :** దయానిలయం వద్ద నిర్మిస్తున్న ఇంటిగ్రెటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పట్టణ వాసుల సౌలభ్యం కోసం నిర్మాణం చేపట్టిన మాడల్ మార్కెట్ పనులను నెల రోజుల్లో పూర్తి చేయలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.



# నాడు తెలంగాణ కోసం.. నేడు కేసీఆర్ కోసం..

**బచ్చనపేట, మన చౌరాస్తా :**

నాడు తెలంగాణ కోసం నేడు కేసీఆర్ కోసం ముందు ఉండి పోరాటం చేయడానికి సిద్ధమని బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. బుధవారం కాళేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా బీఆర్కే భవన్‌లో విచారణకు హాజరైన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు మద్దతుగా జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం హాజరయ్యారు. కమిషన్ అడిగిన ప్రతి ప్రశ్నకు ఆధారాలతో సహా అధినేత కెసిఆర్ నివేదికను సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం

**నల్లగొండ, మన చౌరాస్తా :** నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో బుధవారం నేషనల్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ చింతమల్ల గోవర్ధన్ కుమారుడు అఖిల్‌కుమార్ జన్మదినం సందర్భంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అయిల్ ఫామ్ పరిశీలన

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలో దేవరుప్పలలో రైతు వెంకటరెడ్డి వ్యవసాయ భూమిలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తెలంగాణ ఆయిల్ ఫెడ్, జిల్లా ఉద్యాన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభించారు. రైతులు ఆసక్తి ఉన్న వారు ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ హరికృష్ణ (8790600852)ను సంప్రదించగలరు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ శంకర్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ హరికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చనపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్ అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యి ఇంటికి చేరుకోవడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



నూకల బాల్ రెడ్డి ఆయనను పరామర్శించారు. అధైర్య పడవద్దు దైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట నాయకులు జిల్లా సందీప్, దాచేపల్లి నర్సింగరావు, ఉపేందర్ రెడ్డి, నీల రమేష్, నల్ల మహేందర్, బందారం క్రాంతి, వెంకటయ్య, మ్యాకల రమేష్, అఖిల్ మాల, ఉన్నారు.

# రిలీజ్‌కు రెడీ అయిన నిశ్శబ్ద

మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నిశ్శబ్ద చిత్రాన్ని శ్రీరిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న నిశ్శబ్ద సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్ ను హైదరాబాద్‌లో ఘనంగా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ 'నిశ్శబ్ద టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా.సినిమా కూడా అంతే బాగుంటుంది. త్వరలోనే మా మూవీని థియేటర్స్ లోకి తీసుకొస్తాం. ఇంకా నాలుగైదు ఆసక్తికరమైన మూవీస్ మా ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. ప్రస్తుతం ఆ చిత్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి'అని అన్నారు. డైరెక్టర్ రమణమూర్తి తంగెళ్లపల్లి  మాట్లాడుతూ 'నిశ్శబ్ద చిత్రాన్ని హారర్‌గా థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నాను. ఈ సినిమా చేసే క్రమంలో ప్రొడ్యూసర్ శ్రీనివాస్ ఎంతో సపోర్ట్ అందించారు. అందరి ఆదరణతో 'నిశ్శబ్ద' సినిమా త్వరలోనే థి యేటర్స్‌లోకి వచ్చి మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నా'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ని ర్మాత ఎం. సంధ్యారాణి, హీరో మనోజ్ కుమార్, హీరోయిన్ ఆశితరెడ్డి, సూర్య, నాగలక్ష్మిపాల్గొన్నారు.









## కుబేర నుంచి డుండుం పాట విడుదల


నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న కాంబినేషన్‌లో టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన పాటలు, గ్లిమ్స్ టీ-జర్ మూవీపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈనేపథ్యంలో ఈ చిత్రం నుంచి పీపీ డుండుండుం అంటూ కథానాయిక రష్మికపై చిత్రీకరించిన వీడియో సాంగ్‌ను మేకర్స్ బుధవారం ఉదయం విడుదల చేశారు. చైతన్య పింగళి సాహిత్యం అందించిన ఈ పాటను మంగ్లీ సోదరి ఇంద్రావతి చౌహాన్ ఆలపించగా రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్  సంగీతం సమకూర్చాడు. ఈ పాట వింటుంటే మరో హిట్ అవడమే గాక సోషల్ మీడియాలో ట్రెండిరగ్‌లో ఉంటుందని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## లేడీ డాన్‌గా అనుష్క

కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు- సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు-ంది. పాత్ర రగ్గడ్‌గా.. రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటు-ంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.

## ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్




ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగు పెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది. పవన్‌కల్యాణ్‌తో పాటు ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండిరగ్‌లో ఉంది.  పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.